రైతు బాంధవుడు సీఎం కేసీఆర్

● ఎమ్మెల్యే బానోత్ హరిప్రియనాయక్



సభలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే బానోత్ హరిప్రియనాయక్

గార్ల: రైతుల సంక్షేమం కోసం పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తూ సీఎం కేసీఆర్ రైతు బాంధవుడిగా నిలిచాడని ఇల్లందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ అన్నారు. గురువారం స్థానిక ఏవీఆర్ ఫంక్షన్‌హాల్‌లో జరిగిన బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. తొలుత పుర వీధుల్లో బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యేపై పూలవర్షం కురిపిస్తూ ఘన స్వాగతం పలికారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 65 లక్షల మంది రైతులు రైతుబంధు ఇస్తూ రైతులకు భరోసా కల్పిస్తున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో సీఎం కేసీఆర్‌ను హ్యాట్రిక్ చేసేందుకు బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని సూచించారు. ఇప్పటి నుండే గ్రామాల్లో గడప గడపకు బీఆర్ఎస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను విస్తృత ప్రచారం చేస్తూ గ్రామాల్లో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని నాయకులు, కార్యకర్తలకు ఆమె పిలుపునిచ్చారు. పార్టీ మండల అధ్యక్షుడు గంగావత్ లక్ష్మణ్‌నాయక్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, ఎంపీపీ ఎం.శివాజీచౌహాన్, సర్పంచ్ అజ్మీరా బన్సీలాల్, బి మోతీలాల్, భూక్యా బుజ్జి, దరావత్ సక్రు, బి.శ్రీను, జ్యోతి, ఎంపీటీసీ శీలంశెట్టి రమేష్, లింగాల ఉమేష్, పి రాధాకృష్ణ, ఎండీ.ఖదీర్, బుడిగ మురళి, గాజుల గణేష్, హరిలాల్, హరికిషన్, పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనంలో తోపులాట

గార్లలో జరిగిన బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం సభలో భోజనాలు చేసేందుకు ఒక్కసారిగా పార్టీ కార్యకర్తలు రావడంతో తోపులాట జరిగింది. దీంతో పోలీసులు రంగప్రవేశం చేసి భోజనాల వద్ద క్యూలైన్ ఏర్పాటు చేశారు. ఆత్మీయ సమ్మేళనం సభ విజయవంతానికి గార్ల పోలీసులతో పాటు బయ్యారం, డోర్నకల్, మహబూబాబాద్ టౌన్ 4 మండలాల పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

మెరుగైన చూపు కోసమే 'కంటి వెలుగు'



కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ అరుణరాంబాబు

మరిపెడ రూరల్: పేద ప్రజలకు మెరుగైన కంటి చూపు అందించాలన్న ఉద్దేశంతోనే కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని ఎంపీపీ గుగులోతు అరుణరాంబాబు అన్నారు. మండలంలోని చిల్లంచర్ల రెవెన్యూ పరిధిలోని బురికితండ జీపీలోని ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని ఆమె గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంధత్వ నివారణలో భాగంగానే ప్రతి ఒక్కరికి ఉచితంగా కంటి పరీక్షలు చేసి అవసరం ఉన్న వారికి కళ్లద్దాలు పంపిణీ చేయడం జరుతుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ అజ్మీర వీరన్న, ఉప సర్పంచ్ వీరన్న, బీఆర్ఎస్ నాయకులు వెంకట్‌రెడ్డి, కార్యదర్శి రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

కేసముద్రం : మండలంలోని అన్నారంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని డిప్యూటీ డీఎంహెచ్ఓ అంబరీష్ గురువారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ మేరకు రిజిస్టర్‌లను, శిబిరంలోని ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఆయన వెంట డాక్టర్ హిమబిందు, వడ్డెబోయిన శ్రీనివాస్, ఏఎన్ఎం స్నేహలత, శ్రీలత ఉన్నారు.

తొర్రూరు రూరల్ : కంటి వెలుగు కార్యక్రమం ప్రతి వ్యక్తి జీవితానికి వెలుగునిస్తుందని సర్పంచ్ ఆపావత్ సురేష్, డిప్యూటీ పారా మెడికల్ ఆఫీసర్ వనాకర్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని అమర్‌సింగ్ తండలో వైద్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో సీహెచ్ఓ విజయ్‌కుమార్, డాక్టర్ సాయికుమార్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

అన్నిదానాల్లో అన్నదానం మిన్న

గూడూరు: అన్నిదానాల్లో అన్నదానం మిన్న అని, ప్రతి ఒక్కరూ భగవత్ కార్యక్రమాల్లో సేవా గుణాన్ని కలిగి ఉండాలని ఆలయ కమిటీ అధ్యక్షుడు, సర్పంచ్ నూనావత్ రమేష్‌నాయక్ అన్నారు. మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీనారాయణస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం ఆలయంలో ఆయన అన్నదానం చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ ఏపూరు శ్యాంసుందర్‌రెడ్డి, నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు.

చెక్కు అందజేత

మరిపెడ: ఎస్సీ కార్పొరేషన్ ద్వారా మంజూరైన చెక్కును లబ్దిదారుడుకి ఎంపీపీ గుగులోతు అరుణరాంబాబు అందజేశారు. మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని తండధర్మారం గ్రామానికి చెందినన కొండ్ర భిక్షంకు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా మంజూరైన రూ. 15వేల చెక్కును గురువారం అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు దార ఆనంద్, గుగులోతు లక్పతి, సూపరింటెండెంట్ శేషశైనం తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వానివి ప్రజావ్యతిరేక విధానాలు



మాట్లాడుతున్న సాధినేని వెంకటేశ్వరరావు

కేసముద్రం : కేంద్ర ప్రభుత్వం కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలను అవలంభిస్తుందని ఐఎఫ్‌టీయు జాతీయ అధ్యక్షుడు సాధినేని వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం మండల కేంద్రంలో జరిగిన ఆ సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలో మోదీ ప్రభుత్వం విశాఖ ఉక్కు, ఆయిల్, రక్షణ, విమానయానం, ఎల్ఐసీ, బ్యాంకులు తదితర ప్రభుత్వరంగ సంస్థలను పూర్తిస్థాయిలో ప్రైవేటీకరించాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతుందని ఆరోపించారు. ఐఎఫ్‌టీయు రాష్ట్ర ఉపాధ్యక్షుడు జడ సీతారామయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాస్, ఉపాధ్యక్షులు అనురాధ, విశ్వనాథ్, రాశుద్దిన్, శివబాబు, శివారపు శ్రీధర్, వరదయ్య, విశ్వనాథం, నాగరాజు, మదార్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న జేపీఎస్‌ల సమ్మె



మహబూబాబాద్ రూరల్: రంగోలీ ప్రదర్శన ఇచ్చిన జేపీఎస్ లు



నర్సింహులపేట : సమ్మెలో పాల్గొన్న కార్యదర్శులు

మహబూబాబాద్ రూరల్ : జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమ్మెపై సీఎం కేసీఆర్ స్పందించాలని జేపీఎస్‌ల సంఘం మండల అధ్యక్షుడు బానోత్ సుందర్ అన్నారు. ఎంపీడీఓ కార్యాలయ సమీపంలో చేపట్టిన సమ్మె గురువారం 7వ రోజుకు చేరింది. సమ్మెలో శ్రీనివాస్, కృష్ణవేణి, రజిత, స్పందన, మహేశ్వరి, పార్వతి, నిరోష, ఉమారాణి, జగన్, హరి, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

గార్ల : మండల కేంద్రంలో పంచాయతీ కార్యదర్శుల సమ్మె శిబిరాన్ని జెడ్పీటీసీ సభ్యురాలు జాటోత్ ఝాన్సీలక్ష్మి సందర్శించి సమ్మెకు సంఘీభావం ప్రకటించారు. పొంగులేటి వర్గం జిల్లా నాయకులు వెంకట్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నర్సింహులపేట: పంచాయతీ కార్యదర్శుల దీక్షకు టీపీటీఎఫ్ జిల్లా కమిటీ అధ్వర్యంలో సంఘీభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణువర్థన్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు జినుకుల వెంకట్రామనర్సయ్య, టీపీటీఎఫ్ నాయకులు రామలింగం, శ్రీనివాస్, పాల్గొన్నారు.

కేసముద్రం: ఎంపీడీఓ ఆఫీస్ ఎదుట గురువారం కార్యదర్శుల బాధ్యతలను గుర్తుచేస్తూ రంగోలి వేసి నిరసన తెలిపారు. కార్యక్రమంలో జేపీఎస్‌లు సుమంత్, క్రాంతి, నరేష్, జాఫర్, ప్రవీణ్, శిరీష, రమ్య, వాణి, అనిత, మంజుల పాల్గొన్నారు.

డోర్నకల్: జూనియర్ పంచాయతీ కార్యదర్శుల దీక్షకు గురువారం కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు భరత్‌చంద్‌రెడ్డి, నియోజకవర్గ నాయకుడు డాక్టర్ రాంచంద్రు నాయక్, మండల అధ్యక్షులు బత్తుల శ్రీనివాస్‌యాదవ్ మద్దతు తెలిపారు.

మరిపెడ: దీక్షలో గురువారం ముగ్గులు వేసి నిరసన తెలిపి అనంతరం జేపీఎస్ ఆకారంలో కూర్చొని నిరసన తెలిపారు.

కురవి: జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి అన్నారు. గురువారం ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు గత 7 రోజులుగా చేస్తున్న దీక్షలను పార్టీ నాయకులు సందర్శించి సంఘీబావం తెలిపారు. నాయకులు పోగుల శ్రీనివాస్, కర్నం రాజన్న, కన్నె వెంకన్న, సంఘం రాము, రంజిత్, రాజు, యుగేందర్, పాల్గొన్నారు.

గూడూరు: ఇచ్చిన హామీలను నెరవేర్చాలని సర్పంచ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నూనావత్ రమేష్‌నాయక్ కోరారు. సమ్మెకు కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి, బ్రాహ్మణపల్లి సర్పంచ్ పూనెం యాకయ్య, బాలూనాయక్, శ్రీనివాస్, రవీందర్‌గౌడ్, యాకయ్య పాల్గొన్నారు.

బయ్యారం: పంచాయతీ కార్యదర్శుల ఆందోళనకు గురువారం పలువురు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి బండారి ఐలయ్య, ఎన్డీ మండల కార్యదర్శి నందగిరి వెంకటేశ్వర్లు, సీఐటీయూ మండల కార్యదర్శి వల్లాల వెంకన్న పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

మలిదశ ఉద్యమకారులను గుర్తించాలి

కేసముద్రం: తెలంగాణ రాష్ట్ర సాధనకై అహర్నిశలు పోరాడిన మలిదశ ఉద్యమకారులను, స్వాతంత్ర్య సమరయోధులుగా రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి, పెన్షన్ సౌకర్యాన్ని కల్పించాలని ఉద్యమకారులు చాగంటి కిషన్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో అమరవీరుల స్తూపం వద్ద నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 10న ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌజ్‌లో మండల తెలంగాణ ఉద్యమకారుల విస్తృత సమావేశం జరగనుందన్నారు. ఉద్యమకారులు హాజరుకావాలని కోరారు. కార్యక్రమంలో సోమారపు వెంకటయ్య, బాలమోహన్, నర్సింహారెడ్డి, కొలిపాక వెంకన్న, సూర్య పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి



కొత్తగూడ: అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని బీజేపి పాలసీ రీసెర్చ్ రాష్ట్ర ఇన్‌చార్జ్ భుక్య రాజు డిమాండ్ చేశారు. మండలంలోని పలు గ్రామాల్లో దెబ్బతిన్న పంట పొలాలను గురువారం పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరుగాలం శ్రమించి పండించిన పంట వర్షానికి నేల పాలైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఏజెన్సీ గ్రామాల్లో రైతులకు పట్టాలతో సంబంధం లేకుండా ఎకరాకు రూ.30 వేల ఆర్థికసాయం అందించి రైతులను ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ మండల నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలి



నెల్లికుదురు: వీఓఏల సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు బిర్రు యాకయ్య డిమాండ్ చేశారు. 18 రోజులుగా సమ్మె చేపడుతున్న వీ ఓఏలకు ఎమ్మార్పీఎస్, సీపీఎం ఆధ్వర్యంలో గురువారం సంఘీభావం తెలిపి మాట్లాడారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు తిలక్, సైదులు వీఓఏలు రమేష్, శ్రీను, రాము, రాధిక, భాగ్యలక్ష్మి, శ్వేత, నస్యత్ బేగం, హైమావతి పాల్గొన్నారు.


గార్ల: వీఓఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని సీపీఎం మండల నాయకులు ఎం.గిరిప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలకేంద్రంలో సమ్మె చేస్తున్న వీఓఏలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు వి.పెద్దవెంకటేశ్వర్లు, వీఓఏలు శోభారాణి, ఉమ, వినోద, లక్ష్మి, రమ, పాల్గొన్నారు.

బయ్యారం: సమస్యల పరిష్కారం కోసం దీక్షలు నిర్వహిస్తున్న వీఓఏలకు మండలంలోని పంచాయతీ సిబ్బంది మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా సీఐటీయూ మండల కన్వీనర్ వల్లాల వెంకన్న మాట్లాడారు. కార్యక్రమంలో వీఓఏలు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలి

దంతాలపల్లి : అకాల వర్షాలకు రైతుల ధాన్యం తడవకుండా ఉండేందుకు టార్పాలిన్లు అందుబాటులో ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని జెడ్పీవైస్ చైర్మన్ నూకల వెంకటేశ్వర్‌రెడ్డి అధికారులకు సూచించారు. మండలంలోని పెద్దముప్పారంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా రైతుల ధాన్యంలో నాణ్యత ప్రమాణాలను పరీక్షించి చూశారు. అనంతరం మాట్లాడుతూ త్వరలో ధాన్యం కాంటాలు జరిపి వెంటనే తరలించే విధంగా కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి గాడిపల్లి పందీప్, సొసైటీ ఇన్‌చార్జ్‌లు కోడి సత్యం, బండారి వెంకన్న, పాల్గొన్నారు.

ప్రైవేటు వైపు మొగ్గు చూపుతున్న పాలకులు



బయ్యారం: పాలకులు ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేసి ప్రైవేటీకరణకు మొగ్గు చుపుతున్నారని న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి బండారి ఐలయ్య అన్నారు. మే డే వారోత్సవాల్లో భాగంగా గురువారం బయ్యారంలో ఆ పార్టీ ఆధ్వర్యంలో మోటార్‌సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర పాలకులు అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు నందగిరి వెంకటేశ్వర్లు, దేవేందర్, ఉప్పలయ్య, మురళి, హోలి, నారాయణ, పాల్గొన్నారు

ఎన్‌హెచ్ అలైన్‌మెంట్ మార్చాలని రాస్తారోకో



మహబూబాబాద్ : నేషనల్ హైవే అలైన్‌మెంట్ మార్చాలని బాధితులు రమేష్, నరేష్, శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మున్సిపాలిటి పరిధిలోని ఇల్లందు రోడ్డులోని సబ్‌స్టేషన్ సమీపంలో గురువారం బాధితులు రాస్తారోకో చేసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2006, 2007లో ఇల్లందులో పలు సర్వే నెంబర్లలో సుమారు 150 మంది స్థలాలను కొనుగోలు చేశారన్నారు. నేషనల్ హైవే ముందుగా నిర్ణయించిన వద్ద కాకుండా వేరే ప్రాంతాల్లో నిర్మాణం చేయడానికి పూనుకోవడం సరికాదన్నారు. జిల్లా కేంద్రానికి సుమారు ఐదు కిలో మీటర్ల దూరంలో హైవే బైపాస్ నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. సమస్యపై మంత్రులకు ఎంపీలు, ఎమ్మెల్యేలకు వినతిపత్రం అందచేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో బాధితులు కవిత, కల్పన తదితరులు పాల్గొన్నారు.

రైతులు ధైర్యంగా ఉండాలి



తొర్రూరు రూరల్ : తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ నాయకత్వంలోని ప్రభుత్వం ఉండంగా రైతులు ధైర్యంగా ఉండాలని రైతు మండల కోఆర్డినేటర్ అనుమాండ్ల దేవేందర్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని చెర్లపాలెంలో పీఏసీఎస్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధ్యానం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలతో ధాన్యం తడిచిన మంత్రి దయాకర్ రావు సహకారంతో ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ సట్ల నాగలక్ష్మి, ఎంపీటీసీ ధర్మారపు కిరణ్, సొసైటీ డైరెక్టర్ ప్రమీల, బీఆర్ఎస్ అధ్యక్షుడు అనంతరెడ్డి, పాల్గొన్నారు.

క్లుప్తంగా

ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడిగా ఎండీ.అమీర్

తొర్రూరు రూరల్: భారత విద్యార్థి సమాఖ్య(ఎస్ఎఫ్ఐ) జిల్లా కమిటీ సభ్యుడిగా మండలంలోని చీకటాయపాలెంకు చెందిన ఎండీ.అమీర్‌ను నియమించినట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎల్ మూర్తి గురువారం తెలిపారు. ఈ సందర్భంగా అమీర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘంలో జిల్లాస్థాయిలో పదవిని అప్పగించినందుకు సంఘం బలోపేతానికి, విద్యారంగ సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తానన్నారు.

వేసవి శిక్షణ శిబిరం

కురవి : మండలంలోని వివిధ గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో 6 నుంచి 10వ తరగతి వరకు చదువుకుంటున్న విద్యార్థులకు స్థానిక జెడ్పీ హైస్కూల్‌లో శుక్రవారం నుంచి వేసవి శిక్షణా శిబిరం నిర్వహించడం జరుగుతుందని హెచ్‌ఎం జయసాగర్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇంగ్లీష్, తెలుగు మీడియంలో చదువుకునే విద్యార్థులకు బేసిక్ విషయాలపై ఉచిత శిక్షణ శిబిరంలో కోచింగ్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. వీటితోపాటు క్రీడలు, కళావిద్య ప్రతీ రోజు ఉదయం 7 గంటల నుంచి 11 గంటల వరకు శిక్షణ ఇస్తామని తెలిపారు. పూర్తి వివరాలకు 9866214180, 9160253548 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

8న తహసీల్ ఎదుట ధర్నా

కొత్తగూడ: అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ ఈనెల 8న తహసీల్దార్ కార్యాలయం ఎదుట మహా ధర్నా విజయవంతం చేయాలని ఏఐకేఎంఎస్ రాష్ట్ర నాయకుడు బూర్క వెంకటయ్య పిలుపునిచ్చారు. గురువారం మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు సూర్యం, దేవేందర్, రాంచంద్రు, రాజమల్లు, రాకేష్ పాల్గొన్నారు.

అర్చకుల విరాళం



మహబూబాబాద్ రూరల్ : జిల్లా కేంద్రంలోని శ్రీసాయి మందిరంలో కొనసాగుతున్న అన్నదాన వితరణకు ప్రధాన అర్చకులు ముడుంబై మంగాచార్యులు, వారి కుమారుడు రామానుజాచార్యులు గురువారం రూ.6,1116 విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా వారిని షిర్డీసాయి అన్నదాన కమిటీ కన్వీనర్ కుంచారపు నారాయణమూర్తి, సభ్యులు సన్మానించి అభినందనలు తెలిపారు.

ఆలయంలో పూజలు

నర్సింహులపేట : స్థానిక శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయాన్ని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ నెమరుగొమ్ముల సుధాకర్‌రావు దంపతులు గురువారం దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు, సిబ్బంది ఆలయ సాంప్రదాయం ప్రకారం శాలువాతో సత్కరించి పూజలు చేశారు. స్థానిక బీఆర్ఎస్ నాయకులు ఆయనకు ఘనస్వాగతం పలికారు. ఆలయంలో కోతుల బెడద నివారణకు జాలీ నిర్మాణం కోసం రూ.30 వేల విరాళం అందచేశారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు బిక్షంరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, చైర్మన్ రమేష్ పాల్గొన్నారు.

సీసీ రోడ్డు వేయాలి

దంతాలపల్లి : మండలం కుమ్మరికుంట్లలో షేక్ యాకుబ్‌అలీ ఇంటి నుంచి కట్టు కాలువ వరకు సీసీ రోడ్డు నిర్మించాలని కాలనీవాసులు గురువారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీసీ రోడ్డులేక కాలనీలో వర్షాకాలం అనేక ఇబ్బందులు పడుతున్నామని పలు గ్రామసభల్లో చెప్పారు. ప్రజాప్రతినిధులు శంకుస్థాపన చేసి 15 నెలలు కావస్తున్న ఇంతవరకు మా కాలనీకి సీసీ రోడ్డు వేయలేదని తెలిపారు. ఇప్పటికైనా సీసీ రోడ్డు వేయాలని ప్రజాప్రతినిధులను కోరుతున్నారు. కార్యక్రమంలో కాలనీవాసులు షేక్ యాకూబ్ అలీ, సత్తయ్య, మహ్మద్ అలీ పాల్గొన్నారు.

ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత



తొర్రూరు: ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, జెడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్ తెలిపారు. గురువారం డివిజన్ కేంద్రంలో చాత్తాద వైష్ణవ సంఘం నియోజకవర్గ ప్రతినిధుల సమావేశం నిర్వహించారు. తొర్రూరులో సంఘం భవన నిర్మాణానికి 600 గజాల స్థలం ఇప్పించేందుకు మంత్రి దయాకర్ రావుకు సిఫారసు చేయాలని సంఘ ప్రతినిధులు చైర్మన్, జెడ్పీటీసీలను కోరారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ సురేందర్‌రెడ్డి, కౌన్సిలర్ ఎన్నమనేని శ్రీనివాసరావు, సంఘ అధ్యక్షుడు తిరునగరి శ్రీనివాసస్వామి, ఉపాధ్యక్షుడు సంపత్‌కుమార్, ప్రతినిధులు రజిత, సందీప్, చక్రధర్, విద్యాసాగర్‌లు పాల్గొన్నారు.

సైబర్‌నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

● ఎస్పీ శరత్ చంద్ర పవార్

మహబూబాబాద్ రూరల్ : సైబర్ నేరగాళ్లు ఎప్పటికప్పుడు కొత్త తరహా మోసాలు చేస్తున్నారని, సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ శరత్చంద్ర పవార్ అన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో గురువారం పలు సూచనలు చేశారు. బాధితులకు తెలియకుండా వారితోనే కాల్ డైవర్షన్ యాక్టివేట్ చేయిస్తూ, వారి వాట్సప్ తమ ఆధీనంలోకి తీసుకుని డబ్బులు అత్యవసరంగా పంపమని కోరుతూ సైబర్ మోసాలకు పాల్పడుతున్నారని తెలిపారు. సైబర్ నేరగాళ్లు బాధితులకు వివిధ కంపెనీల సర్వీస్ సెంటర్ నుంచి మాట్లాడుతున్నామంటూ పరిచయం చేసుకుని సైబర్ నేరగాళ్లు మీకు జరుగుతున్న సేవల్లోని ఇబ్బందిపై కాల్ సెంటర్కు ఫిర్యాదు చేశారా అని అడుగుతారన్నారు. బాధితులు అలాంటి ఫిర్యాదులేమీ చేయలేదని చెప్పిన వెంటనే సైబర్ నేరగాళ్లు తమ రికార్డుల్లో ఫిర్యాదు నమోదై ఉందన్నారు. అదేవిధంగా ఫేక్ నంబరుతో మీ వాట్సాప్‌ను సైబర్ నేరగాళ్ల ఫోన్లో ఇన్ స్టాల్ చేసుకుంటారని, తద్వారా వాట్సాప్ కాంటాక్ట్స్ లిస్ట్‌లో ఉన్న అందరికి అత్యవసరంగా రూ.2వేలు ఫోన్ పే లేదా గూగుల్ పే ద్వారా నకిలీ 698 42 నంబర్‌కు పంపాలని చెప్పి డబ్బులు లాగేస్తారని సూచించారు. వీటిపై ప్రజలు జాగ్రత్త వహించాలని ఎస్పీ సూచించారు.

సమ్మేళనాన్ని కాపీ కొట్టిన బీఆర్ఎస్ నేతలు



సీఐతో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

డోర్నకల్ : ఖమ్మం జిల్లాలో పొంగులేటి శ్రీనివాస రెడ్డి నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనాలను అధికార పార్టీ కాపీ కొట్టి రాష్ట్రవ్యాప్తంగా సమ్మేళనాలు నిర్వహించారని కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు డాక్టర్ రాంచంద్రునాయక్ ఆరోపించారు. మండలంలోని గొల్లచర్లలో కూల్చిన కాంగ్రెస్ గద్దెను పార్టీ జిల్లా అధ్యక్షుడు భరత్‌చంద్‌రెడ్డి, రాంచంద్రునాయక్ పరిశీలించిన అనంతరం డోర్నకల్ పోలీస్‌స్టేషన్‌లో సీఐ వెంకటరత్నంను కలిసి కేసు గురించి చర్చించారు. అనంతరం పార్టీ కార్యకర్తల సమావేశంలో రాంచంద్రునాయక్ మాట్లాడుతూ అధికార పార్టీ నాయకులు, కార్యకర్తల నుంచి వస్తున్న వ్యతిరేకతను తట్టుకోలేక ఆత్మీయ సమ్మేళనాలను నిర్వహిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బత్తుల శ్రీనివాస్‌యాదవ్, పగడాల వెంకటేశ్వర్లు, కాసం శేఖర్ పాల్గొన్నారు.

ప్రజల ఆదరణ చూసి ఓర్వలేకే విమర్శలు

గొర్లచర్లతో పాటు నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజల నుంచి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక బీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్‌పై ఆరోపణలు చేస్తున్నారని కాంగ్రెస్ నియోజకవర్గ నాయకుడు మాలోతు నెహ్రూనాయక్ అన్నారు. మండలంలోని గొల్లచర్లలో బీఆర్ఎస్ నాయకులు కూల్చిను గద్దెను గురువారం కాంగ్రెస్ నాయకులు పరిశీలించి పార్టీ కార్యకర్తలతో మాట్లాడారు. డీఎస్ జగదీష్, లాలూ నాయక్, హరికృష్ణ, వెంకటేశ్వర్లు, దేవ్‌సింగ్, బానోత్ శంకర్ నాయక్, తారాచంద్, శ్రీను, పాల్గొన్నారు.

దుకాణాదారులు ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలి



దుకాణాన్ని సీజ్ చేస్తున్న మున్సిపల్ సిబ్బంది

తొర్రూరు : దుకాణాదారులు తప్పనిసరిగా ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలని ఇన్‌చార్జ్ మున్సిపల్ కమిషనర్ సింగారపు కుమార్ తెలిపారు. గురువారం పట్టణంలోని పలు వాణిజ్య సముదాయాల్లో మున్సిపల్ సిబ్బంది తనిఖీలు నిర్వహించారు. ట్రేడ్‌లైసెన్స్ లేకుండా నడుపుతున్న నాలుగు బిర్యానీ హోటళ్లను సీజ్ చేశారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ ట్రేడ్‌లైసెన్స్ తీసుకోకుండా అనధికారికంగా దుకాణాలు నడిపితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్లాస్టిక్ నిర్మూలనకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ రాజు, జూనియర్ అసిస్టెంట్ శ్రావణ్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

క్రైం కార్నర్

గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

మరిపెడ రూరల్: గుర్తుతెలియని వాహనం బైక్‌నుఢీకొట్టగా గొర్రెల కాపరి అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన మండలంలోని బుర్హాన్‌పురం సమీపంలోని ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద గురువారం రాత్రి జరిగింది. మరిపెడకు చెందిన పాక శేఖర్ (40) తన గొర్రెల మందకు వ్యాధి నిరోధక మందుల కోసం మండలంలోని తానంచర్లకు తన బైక్‌పై వెళ్లాడు. మందులు తీసుకొని తిరిగి ఇంటికి వస్తున్న క్రమంలో బుర్హాన్‌పురం శివారు ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద గుర్తుతెలియని వాహనం బైక్ వెనుక నుంచి ఢీ కొట్టడంతో శేఖర్‌కు తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకుని దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.

ట్రాక్టర్, బైక్ ఢీ..ఒకరికి గాయాలు

నెల్లికుదురు : ట్రాక్టర్ మోటార్ సైకిల్ ఢీకొన్న ఘటనలో ఒకరికి తీవ్ర గాయాలైన సంఘటన మండలంలో గురువారం సాయంత్రం చోటు చేసుకుంది. మండలంలోని సూర్య తండాకు చెందిన ట్రాక్టర్ మహబూబాబాద్ నుంచి నెల్లికుదురు వైపునకు వస్తుంది. మహబూబాబాద్ కంకరబోర్డు కాలనీకి చెందిన మహ్మద్ సమీర్ తన ద్విచక్రవాహనంపై నెల్లికుదు రు నుంచి మహబూబాబాద్ వైపుకు వెళ్తున్నాడు. ఈ క్రమంలో మండలంలోని బంజర స్టేజి వద్దకు వస్తున్న క్రమంలో మోటార్ సైకిల్‌ను లక్ష్మీపురం వైపునకు తిప్పడంతో ట్రాక్టర్ బైక్‌ను ఢీకొట్టిందన్నారు. సమీర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు ఏరియా ఆస్పత్రికి తరలించారు.

నిందితుడికి రిమాండ్

దంతాలపల్లి : మండలకేంద్రానికి చెందిన తాడ శివశంకర్ గతంలో తన బైక్‌ను మండల కేంద్రంలో ఒక మెకానిక్ షాపు ముందు పెట్టాడు. అతని పని ముగించుకొని వచ్చేసరికి బైకు కనిపించకపోవటంతో పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు గురువారం బైకు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు నరేష్‌ను రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై కూచిపూడి జగదీష్ తెలిపారు.

పోలీసుల అదుపులో అనుమానితులు

మహబూబాబాద్ రూరల్ : చోరీలకు పాల్పడుతున్నారనే అనుమానంతో టౌన్ పోలీసులు ముగ్గురిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు సమాచారం. ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి ముగ్గురు యువకులు బుధవారం అర్థరాత్రి వచ్చారు. వారు ఆస్పత్రి ఆవరణలో అనుమానాస్పదంగా తిరుగుతుండడంతో అనుమానం వచ్చి సిబ్బంది డయల్ 100కు సమాచారం ఇచ్చారు. పోలీసులు వారిని తీసుకెళ్లారు. ఎస్సై రవిని వివరణ కోరగా ముగ్గురు కంబా లపల్లికి చెందిన వారీగా గుర్తించామన్నారు.ఆస్పత్రిలో తమ బంధువులను కలిసేందుకు వచ్చారన్నారు.